# మేష్టారి కుక్కపిల్ల

'రాజా'

శంకరం మేష్టారు చాలాకాలంనించి ఆ హైస్కూల్లో పనిచేస్తున్నవారే. నేనాయనక్రింద్నే చదువుకుని, మళ్లా ఆయనతోనే యిప్పుడు మేష్టరీ చేస్తున్నాను అయినా నేనాగురుభావం వదలకుండా 'శంకరంమేష్టారు' అనే పిలుస్తూ ఉండేవాణ్ణి.

ఓరోజున మేమిద్దరం బజారుకెళ్లాం. అక్కడ ఒక కొట్లో కుక్కపిల్లల్ని అమ్ముతున్నారు. మేష్టారు చాలా మోజుపడిపోయి, "నేనూ ఓకుక్కపిల్లని కొంటానోయ్" అన్నారు.

"వద్దు మేష్టారూ, మనదగ్గిరడబ్బా, దస్కమా కాయడానికి? ఎలావచ్చింది అలానే వెడుతుందాయె! అందులోనూ ఈకుక్కపిల్లలేంబాగాలేవు. కొనొద్దు" అన్నాను

"నువ్వొట్టి పూపష్ప మండూకంలా ఉన్నావే. కాస్త ముందూవెనకా ఆలోచించుకోలేవు. నేను బ్రహ్మచారి ముండావాణ్ణి. నాకేమీ తోచదుగదా! నేనీ వయస్సులో పెళ్లిచేసుకోలేను. అంచేతనాకు సన్నిహితంగా నాసుఖాల్లో నవ్వి, కష్టాల్లో ఏడ్చే మిత్రుడుండొద్దూ? ఇంటికి రాగానే చక్కహా ముద్దొస్తూ, ఒక చిన్న కుక్కపిల్ల పరిగెత్తుకుని వస్తూంటే మనస్సుకి ఎంత శాంతిగా ఉంటుంది! మనస్సుకెంత ఆహ్లాదకరంగాఉంటుంది! న్యూటన్ అంతగొప్ప విజ్ఞానికూడా కుక్క ఉండడం తెలియదూ?"

"కాని ఆకుక్కపిల్ల న్యూటన్ అంతకష్టపడి రాసిన కాగితాల్ని యిట్టే తగలెట్టలేదూ?"

"అలాగే అల్లరి చేస్తూ ఉండాలిమరి మన యింట్లో పాపాయిలు అల్లరి చేస్తూంటే మనం సహిస్తామూ లేదా? అలాగే అనుకో. కుక్కపిల్ల ఉంటే ఇల్లు కల కలలాడుతుంది. జీవితం అంటే ఎంతో ఆసక్తి పుడుతుంది. చంటి పిల్లలు లేని లోటు తీరుతుంది." అన్నారాయన.

"సరే, అయితే, మీయిష్టం" అన్నానేను చేసేదిలేక,

ఆయన కుక్కపిల్లలన్నిట్లోకీ ఒక నల్లటి పిల్లని సెలక్టు చేశారు అది ఒట్టి ఊర కుక్క. చాలా బలహీనంగా ఉంది. కాగడా పుచ్చుకు వెదికినా దాని మొహంలో ఎక్కడా 'కళ' అనేమాటే లేదు అది ఏమిచ్చినా తాగకుండా సత్యాగ్రహం చేసేది అన్నిట్లోకీ అది ఆయనకి బాగా నచ్చిందట. దాని చూపుల్లోఏదో తెలివి తేటలు అంతర్నిగూఢమై ఉన్నాయన్నారు అది చాలా ఏక్టివ్‌గా ఉందన్నారు దాని పీరసపు కళ్లని జ్యోతుల్లాగున్నాయని వర్ణించి చెప్పారు

ఎలాగయితేనేం, ఆ ఎనుకలగూడు నెత్తుకుని ఆయన యింటికి వెళ్లాడు ఓనెలదాకా అది కదలటమే మానేసింది. రెండు మెతుకులు ఏదో అయిష్టంగా కొరకడం, పడుకోడం ఇంతేదాని పని మేష్టారు మాత్రం రాత్రింబవళ్లు ఎడతెగకుండా కుక్కపిల్లమీద కనిపించిన పుస్తకాలన్నీ చదివేశారు, అనేక వెటర్నరీ డాక్టర్ల సలహాలు తీసుకున్నారు స్వయంగానే ఆకుక్కకి పథ్యాలూ పానాలు, స్నానాలూ యిత్యాది బాకీలన్నీ చేసే

శారు, యిన్ని చేసినా ఒకుక్కపిల్ల తేరుకోనూ లేదు, చావనూలేదు.

యిలా ఒక ఏడు గడిచింది, అప్పటికిక్రమంగా ఆకుక్కపిల్లలో కాస్త మాంసం పెరిగింది, బలిసింది ఎప్పుడూ పడుకునేదల్లా ఒక్కనిమిషమేనా పడుకోకుండా పరిగెత్తడం మొదలెట్టింది. దాని కళ్లు మేష్టారు చెప్పినట్లే జ్యోతుల్లా వెలిగాయి ఇదంతా చూసింతర్వాత శంకరం మేష్టారి ఆనందం వర్ణనాతీతం. చివరికి ఆయన ఆకుక్కపిల్లమీద ఒక గేయంరాసి ప్రచురించాడుకూడాను

కాని సుఖాలు కలకాలం ఉండవన్నట్టుగా ఆయనకి కొన్ని కష్టాలు సంభవించాయి. ఆకుక్కపిల్ల వరపని తెగ అల్లరి చెయ్యటం మొదలెట్టింది అది ప్రస్తుత ప్రపంచ స్థితి అంతా తప్పని ఊహించిందేమో, దాని యిష్టంవచ్చినట్టు తవ్వడం, సామాను సర్దడం ఆరంభించింది దాని మొదటి పని మేష్టారి పాత బూట్లని తుత్తునియలు చేసింది బహుశా దాని ఉద్దేశం మేష్టారి చేత బలవంతాన కొత్త బూట్లని తొడిగించాలనేమో! —

ఓరోజు మేష్టారు రోజూవుంటూ మా యింటికి పరిగెత్తుకుని వచ్చారు ఆయనికి మామూలుగా రోజూ ఉండాల్సిన తలపాగా నెత్తిన లేదు. ఎంతలో ఆయన బట్టతల మిల మిలా అద్దంలా మెరిసి పోతోంది

"మేష్టారూ, ఏమిటిది? మీతలపాగాఏది?" అని అడిగాను ఆస్థితిలో ఆయన్ని చూడగానే.

"నా ఆరు జరీపాగాలూ తుక్కు తుక్కయిపోయాయి. నాకీ వాళటికి ఒక్కటీ లేదు సిఖం దువా ఒకటిద్దా ఈవాల్టికి" అన్నారాయన

"ఏమైందేమిటి?" ఆశ్చర్యంగా అడిగాను. నా మనస్సులో "సరిగ పాగాలిచ్చెనే" అనే పల్లవి జ్ఞాపకం వచ్చింది,

"నా తలపాగాలల్లో కొన్నింటిని మా కుక్కపిల్ల తినేసింది తతిమ్మా వాటిని తుత్తునియలుగా పీకేసింది." అన్నారాయన దీనంగా.

నేను నా ఖండువా తీసియిచ్చి, "దీనైనా కాస్త జాగ్రత్తగా చూసుకోండి." అని చెప్పి ఆయన్ని పంపేశాను. తలపాగా తలకి చుట్టుకుని ఆయన వెళ్లిపోయారు.

తరవాత మూడురోజులూ శంకరం మేష్టారు కుక్కపిల్లమీద ఎన్నో రిపోర్టులు చెప్పారు. ఆయన గడియారం చిన్నాభిన్నమై పోయిందట! ఆయన యింట్లో కప్పులూ, సాసర్లూ నుగ్గు నూచ యిపోయాయిట! ఆయనకున్న నాలుగు కోట్లూ చీలికలు పేలికలు అయిపోయాయిట! యిరుగు పొరుగు లందరూ ఆ కుక్కపిల్లమీద పోలీసులకి కంప్లెయింటులు చేశారట! కాని యిన్నయినా కూడా ఆయన ఆనాడు న్యూటన్ కుక్క తన కాగితాలు కాల్చేసినప్పు డెంత ఓర్పు చూపించాడో, అంత ఓర్పు వహించారు

ఓ ఆదివారం నేను తీరుబాటుగా పేపరు చదువుకొంటూంటే మా ప్యూన్ పరిగెత్తుకుని వచ్చి "ఏమండోయ్ ఈవాళ ఎవరో రెండు రెండెడ్ల బళ్ళనిండా సామాను వేసుకుని, మిమ్మల్ని [illegible] మాట్లాడాలంటున్నారు" అని చెప్పాడు. నేను ఎవరుచెప్మా అని ఖంగారుగా పరిగెత్తుకుని వెళ్లేసరికి అక్కడ రెండు రెండెడ్ల బళ్లు, మంచాలూ కుర్చీలూ. బీరువాలూ. వగైరా [illegible] సామాన్లలోనుంచి కనిపించాయి

ఇంతలో ఒక బండిలోంచి సామానంతా తొక్కిగిలించి శంకరంమేష్టారు బయటికివచ్చారు.

"ఇహ పీడవదిలిందిలే, మా యింటాయనా యింటావిడల పీడ వదల్చుకొన్నా. ఇంక మనకి ఏపోరూ ఉండదు. సరేగాని, ముందీసామాను లోపల పెట్టించు" అన్నాడు,

ఆహ్వాన రహితంగానే శంకరంమేష్టారూ, వారి అతిప్రియమైన కుక్కా నా అతిథులయ్యారు. సామాను పెట్టించాక తీరుబాటుగా ఉయ్యాలమీద కూర్చుని ఆయన చెప్పడం ఆరంభించారు.

"మా కుక్కపిల్ల మొదట్లో చేసే అల్లరికి నేనేమీ అడ్డు చెప్పకపోవడంచేత క్రమంగా దాని ఉత్సాహం రెట్టింపై పోయింది. అది మాయింటాయన్ని పట్టించి, ఆయన యిల్లుకూడా నర్దడం ఆరంభించేసరికి ఆయన మొదటి వార్నింగ్ యిచ్చారు.

"మా కుక్కపిల్ల ఉండే అసాధ్యపు కుక్క. దేవాంతకపు కుక్క! మొదటివార్నిగ్ యిచ్చారు గదా. ఇంకా రెండు మూడు వార్నింగులు తప్పకుండా ఉంటాయనుకుంది. అది ఒక రోజు తెల్లారకట్టే ఆయన పూజమందిరం ప్రవేశించి దేవుడి విగ్రహాల్ని కరుచుకుని జపేళుడిలాగ బురదలో పడేసింది. పొద్దెక్కి ఆయన ఆరగింపు చేద్దామంటే విగ్రహాలు కనిపించక వెదికి వెదికి చివరకి స్వామిని బురదలో చూసి, దేవుడికి క్షమార్పణలు చెప్పుకుని దానికి 'తిరుమంజనం' ఆచరించి అపర త్యాగరాజంత పని చేశాడు.

"ఆయన మూడోవార్నింగ్‌గా యీసారి చేశారంటే నేనుమళ్లా గుమ్మంతొక్కడానికి వీల్లేదని ఇల్లు ఖాళీ చేయాల్సిఉంటుందనీ చెప్పాడు. సరే నని చెప్పి కుక్కనితీసుకుని దాన్ని బుజ్జగించి "మాప్మవుకాదూ, మళ్లాఇల్లా చెయ్యకేం?" అని మెల్లిగా ముద్దుగా కూకలేశాను.

"ఆతర్వాత అది రాత్రికి రాత్రి ఎవ్వరెళ్లిందో తెల్లారేసరికి మా యింటినిండా తలవెంట్రుకల పోగులున్నాయి. యింతలో యింటావిడ చిన్న పిలకంత జుట్టుతో వచ్చింది. నేనురోజూ ఆవిడ జుట్టునిచూసి "ఈవిడ యింత పెద్దకాలం వచ్చినా నల్లగా మోకాళ్ళదాకా ఎంత జుట్టుందో!" అని ఆశ్చర్యపోతూండేవాణ్ణి. ఈవాళ మాకుక్క ఆవిడ సవరాల్ని దొంగిలించి నాకు ఒక నగ్న సత్యాన్ని బుజువు చేసింది.

"యింటావిడా, యింటాయనా వన్ను కొట్టినంతపని చేసేసరికి నేను నాకుక్కని తీసుకుని వాళ్ళకొక సలాం చెప్పి, సామానంతా వేసుకుని ఇక్కడికి వచ్చేశాను. యిదీ నాకథ" అని చెప్పి ఆయన ముగించారు.

ఆయన యిప్పటికీ మాయింట్లోనే ఉన్నారు. మూగిదాని పెళ్లాడిన వాడికథలాగ (దంబ్ వైఫ్ క్యూర్డ్) ఇది మళ్లీ మొదట్లోలాగ బద్దకపుకుక్క అయిపోతే బాగుండునని ఎంతోగా కోరుకొంటున్నాను. కాని అది అసాధ్యమేమో! అదిప్పుడు మాయింట్లో చేస్తోన్న నష్టానికి అంతులేదు.

ఎన్నెన్ని గొడవలయితేనేం? శంకరం మేష్టారు అంటూంటారు. ఏమోయ్ శ్రీశ్రీ ఏమన్నాడో తెలుసా?

కుక్కపిల్లా
అగ్గిపిల్లా
సబ్బుబిళ్లా
హీనంగా చూడకుదేన్నీ
కవితామయమేనోయ్ అన్నీ!"

అంటూంటారు.

ఆనందవాణి
పోస్టుబాక్సు నెంబరు
# 1583
—మేనేజరు